ప్రజాశక్తి
శుక్రవారం 15 డిసెంబర్ 2023
8 పేజీలు





విశాఖపట్నం అనకాపల్లి

కె.కోటపాడులో నినదిస్తున్న అంగన్‌వాడీలు



సర్కారుపై సమరభేరి



జివిఎంసి గాంధీ విగ్రహం ఎదుట రాత్రివేళ శిబిరంలోనే నిద్రిస్తున్న ఆశాలు

- సమ్మెను ఉధృతం చేసిన అంగన్‌వాడీలు
- 36 గంటల మహాధర్నాకు దిగిన ఆశాలు

అంగన్‌వాడీలు, ఆశాలు సమరభేరి మోగించారు. తమ సమస్యలను పరిష్కరించని సర్కారుపై ఉక్కు పిడికిలి బిగించారు. సమ్మెలో భాగంగా ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట గురువారం అంగన్‌వాడీలు మోకాళ్లపై నిల్చొని నిరసనలు తెలిపారు. బలవంతంగా అంగన్‌వాడీ సెంటర్లను తెరిచేందుకు వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. మరోపక్క ఆశాలు విశాఖ, అనకాపల్లి జిల్లా కేంద్రాల్లో 36 గంటల మహాధర్నాకు దిగారు. వీరికి పలువురు మద్దతు తెలిపారు.

(వార్తలు 5, 8 పేజీల్లో..)

ఆసుపత్రిలో హాహాకారాలు

- ఇండస్‌లో అగ్నిప్రమాదం
- భారీగా ఆస్తి నష్టం
- 47 మంది రోగులు క్షేమం



ఇండస్ ఆసుపత్రి నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగరం నడిబొడ్డున జగదాంబ జంక్షన్ సమీపంలో కెజిహెచ్ డౌన్‌లో ఉన్న ఇండస్ హాస్పిటల్‌లో గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో అప్పటి వరకూ ఎంతో ప్రశాంతంగా ఉన్న ఆసుపత్రిలో హాహాకారాలు మిన్నంటాయి. ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. రెండో అంతస్తులోని ఆపరేషన్ థియేటర్‌లో నైట్రస్ ఆక్సైడ్ లీకేజ్ కావడంతో జరిగిన ఈ ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు, రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన అక్కడ చేరుకున్నారు. సహాయక చర్యలను పకడ్బందీగా చేపట్టారు. దీంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 47 మంది రోగులు క్షేమంగా బయటపడ్డారు. రోగులలో 22 మందిని సమీపంలోని మెడికవర్ ఆసుపత్రికి, ఇద్దరిని కెజిహెచ్‌కు, మిగిలిన వారిని విజేత ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కలెక్టర్ ఐదుగురితో కూడిన విచారణ కమిటీని వేశారు.



అస్వస్థతకు గురైన మహిళ

ఘటనా స్థలాన్ని పరిశీలించిన సిపిఎం నేతలు

ఘటనా స్థలాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావు, వి.కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్న రోగులు పొగకు తీవ్ర అస్వస్థతకు గురయ్యారన్నారు. వారికి మెరుగైన చికిత్సను ఉచితంగా మిగతా 2లో..

ఐఎన్ఎస్ తర్ముగ్లీ జలప్రవేశం

వార్త 2లో..

రుషికొండలో కేంద్ర బృందం పర్యటన

వార్త 2లో..

తుపాను, కరువు బాధితులను ఆదుకోవాలని ఆందోళన

వార్త 2లో..

విన్నపాలు వింటూ..

- అనకాపల్లి జిల్లాలో కొనసాగుతున్న లోకేష్ పాదయాత్ర
- 'యువగళం'కు ఆశించినంతగా రాని జనం



లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనకాపల్లి జిల్లాలో గురువారానికి నాలుగో రోజుకు చేరింది. యలమంచిలి మండలం కొత్తూరు ఎస్‌వి కన్వెన్షన్ క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర లైన్ కొత్తూరు, సోమన్నపాలెం, యర్రవరం, యలమంచిలి మీదుగా రాంబిల్లి మండలంలోకి ప్రవేశించింది. అక్కడ నారాయణపురం, మామిడివాడ, కొత్తూరు జంక్షన్ మీదుగా పంచదార్లకు చేరుకుంది. పంచదార్లలో లోకేష్ రాత్రి బస చేశారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రతిరోజూలాగే ముఖాముఖి నిర్వహించారు. పాదయాత్రలో వచ్చిన వినతులు వింటూ, హామీలు ఇస్తూ రోజంతా ముందుకు సాగారు.

బుధవారం సాయంత్రం పాదయాత్ర యలమంచిలి మార్గంలో ప్రవేశించినపుడు బల ప్రదర్శన చాటుకున్న టిడిపి, జనసేన నాయకులు గురువారం సమీకరణపై దృష్టి పెట్టలేదు. దీంతో పాదయాత్ర తక్కువ మందితో సాగింది. జనసేన, టిడిపి కార్యకర్తలు కంటే పాదయాత్రలో పాల్గొన్న మిగతా 2లో..

విశాఖ బాలోత్సవం ప్రారంభం

సందడి చేసిన చిన్నారులు



మాట్లాడుతున్న రమాదేవి, వేదికపై పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగరంలో మూడు రోజులు పాటు తలపెట్టిన 'విశాఖ బాలోత్సవం' గురువారం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. గ్రీన్ పార్క్ హోటల్ రోడ్డులో సెయింట్ ఆంథోనీ తెలుగు మీడియం ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో జరుగుతున్న ఈ పిల్లల పండుగ ప్రారంభ సభకు విశాఖ బాలోత్సవం ఉపాధ్యక్షురాలు కె.రమాప్రభ అధ్యక్షత వహించారు. ఈ మెగా చిల్డ్రన్ ఫెస్టివల్‌ను విశాఖ బాలోత్సవం గౌరవాధ్యక్షులు లయన్స్ క్లబ్‌కు చెందిన డాక్టర్ ఎన్‌విఎన్. దుర్గాప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు పిల్లలు అటు పుస్తకాలకో లేక మొబైల్ ఫోన్లకో అంకితమై పోతుండటం వల్ల వారి సృజనాత్మకత, క్రీడల పట్ల వారి ఆసక్తి వంటివన్నీ మరుగున పడిపోతున్నాయని తెలిపారు. అందువల్ల వారి సంపూర్ణ ఎదుగుదల కుంటుపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ నిర్వహిస్తున్న విశాఖ బాలోత్సవం పిల్లల్లోని సృజనాత్మక ఆలోచనలకు, కళాత్మక విలువలకు, క్రీడా స్ఫూర్తికి వేదిక కాబోతోందన్నారు. ఇటువంటి బాలోత్సవం ప్రతి ఏటా నిర్వహించాలని కాంక్షిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి బాలోత్సవ నాయకులు డి.రమాదేవి మాట్లాడుతూ పిల్లలకు ఇటువంటి ఉత్సవాలు కొత్త శక్తిని ఇస్తాయన్నారు. నిర్వాహకులను అభినందించారు. సభలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ డిఎం.రావు, ఆర్‌సిఎం స్కూల్స్ డిజిఎం పి.రత్నకుమార్, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధి బిమ్మి బాల, ఆసరా ఛారిటబుల్ సొసైటీ మిగతా 2లో..



పాటలతో ఆకట్టుకున్న విద్యార్థినులు

ఐఎన్ఎస్ తర్ముగ్లీ జలప్రవేశం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఐఎన్ఎస్ తర్ముగ్లీ ఫాస్ట్ ఎటాక్ క్రాఫ్ట్ (ఎఫ్ఎసి) యుద్ధనౌక గురువారం విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డులో ఉన్నతాధికారుల సమక్షంలో జలప్రవేశం చేసింది. ఫాస్ట్ ఎటాక్ క్రాఫ్ట్‌గా రూపొందిన ఈ నౌకకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. తొలుత 2006లో మాల్దీవియన్ నేవల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఎంఎన్‌డిఎఫ్)కు దీన్ని కేంద్ర ప్రభుత్వం బహుమతిగా ఇచ్చింది. ప్రస్తుతం ఈ నౌక ఈ ఏడాది మేలో పోస్ట్ ఎక్స్‌టెన్సివ్ రిస్టోరేషన్ పనులకు నేవల్ డాక్‌యార్డుకు విచ్చేసింది. ఆరు నెలల పాటు అన్ని పరీక్షలనూ పూర్తిచేసుకుని రీ-ఇండక్షన్ (పున:ప్రవేశం) గురువారం చేసింది. ఈ యుద్ధ నౌక పూర్తిగా మరింత అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో నేవల్ డాక్‌యార్డులో ఫిట్టింగ్ చేయబడింది. ఎంటియు ఇంజిన్లు, వాటర్ జెట్ యంత్ర సామగ్రి, అబ్బురపరిచే తాజా కమ్యూనికేషన్ వ్యవస్థ, 30 ఎంఎం గన్, అడ్వాన్స్‌డ్ రాడార్ సిస్టంతో సిద్ధం చేయబడింది. తీర గస్తీ (కోస్టల్ సర్వేలెన్స్) కోసం, దేశంలోని తూర్పు కోస్తా తీరం, కేజీ బేసిన్ రక్షణ కోసం ప్రత్యేకించి ఉద్దేశించిన నౌకగా దీన్ని మరింతగా సిద్ధం చేశారు. ఐఎన్ఎస్ తర్ముగ్లీకి కమడోర్ సత్పాల్‌సింగ్ కమాండింగ్ అధికారిగానూ, ఆంధ్రప్రదేశ్‌లో ఇన్‌ఛార్జిగానూ వ్యవహరించనున్నారు. అండమాన్ జిఆర్ఎస్ఇలో గతంలో తయారు చేయబడిన ఈ యుద్ధనౌక 320 టన్నుల బరువు, 48 మీటర్ల పొడవుతో ఉండి గంటకు 30 నాటికల్ మైళ్ల వేగంకంటే ప్రయాణించే సామర్థ్యం కలది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా చీఫ్ ఆఫ్ మెటీరియల్ వైస్ అడ్మిరల్ సందీప్ నైథానీ హాజరయ్యారు.



జలప్రవేశం చేసిన తర్ముగ్లీ

మొదటి పేజీ తరువాయి..

విశాఖ బాలోత్సవం ప్రారంభం

ప్రతినిధి సుధా, కన్సర్న్ సంస్థకు చెందిన జోష్, బాల వికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశరావు, విశాఖ బాలోత్సవం గౌరవ సలహాదారు డాక్టర్ వైఎల్ఎన్.రావు మాట్లాడారు. మూడు రోజులు జరిగే ఈ మెగా చిల్డ్రన్ ఫెస్టివల్ విధివిధానాలను, వాటికి సంబంధించిన వివరాలను కె.రమాప్రభ వివరించారు. అడిగిన వెంటనే సెయింట్ ఆంథోనీ స్కూల్ ఆవరణను పెద్ద మనసుతో ఇచ్చినందుకు రెవరెండ్ ఫాదర్ పి.రత్నకుమార్‌కు, ఫెస్టివల్ విజయవంతం కావడానికి సహాయ సహకారాలందించిన వారందరికీ విశాఖ బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జిఎస్.రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు వెయ్యి మందికిపైగా పిల్లలు పాల్గొన్న ఈ ప్రారంభ సభకు విచ్చేసిన వారందరికీ విశాఖ బాలోత్సవం ఉపాధ్యక్షులు ఎం.ఎల్లాజీ ఆహ్వానం పలికారు. విశాఖ బాలోత్సవం అధ్యక్షులు పి.రఘు, ఉపాధ్యక్షులు దండు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తొలిరోజు పోటీలు ఇలా..

ఎంవిపి.కాలనీ : కల్చరల్ ఈవెంట్స్‌లో సీనియర్స్ విభాగంలో జానపద గీతాలాపన (సోలో), దేశభక్తి గీతాలాపన (బృందం), దేశభక్తి గీతాలాపన (సోలో), మిమిక్రీ, రైమ్స్ (ఇంగ్లీష్), పౌరాణిక పద్యగానం అంశాలలో పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో జానపద గీతాలాపన (సోలో), లఘు నాటికలు, జానపద గీతాలాపన (బృందం), విచిత్ర వేషధారణలు జూనియర్స్, రైమ్స్ (తెలుగు) అంశాలలో పోటీలలో నిర్వహించారు. అకడమిక్ ఈవెంట్స్‌లో సీనియర్స్ విభాగంలో చిత్రలేఖనం (స్పాట్ డ్రాయింగ్), కార్టూన్ గీయడం, వ్యాస రచన (తెలుగు), వ్యాస రచన (ఇంగ్లీష్), స్పెల్ బి (ఇంగ్లీష్), సైన్స్ ఎగ్జిబిషన్, దినపత్రికా పఠనం, మ్యాపింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఆసుపత్రిలో హాహాకారాలు

అందించాలని కోరారు. హాస్పిటల్స్‌లో తమ అనారోగ్య సమస్యల నుంచి ఆరోగ్యంగా బయటపడాలని లక్షల రూపాయలు వెచ్చించి రోగులు వైద్యం పొందుతారని, అటువంటి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యానికి ఉందని అన్నారు.

విచారణకు ఆదేశించాం : సుబ్బారెడ్డి, అమర్‌నాథ్

ఎంవిపి.కాలనీ : అగ్ని ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించామని వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి తెలియజేశారు. ఆసుపత్రిలో ప్రమాద విషయం తెలుసుకొని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి సుబ్బారెడ్డి ఆసుపత్రికి వెళ్లి అక్కడ పరిస్థితిని సమీక్షించారు. అనంతరం పలువురు రోగులను పరామర్శించారు.

తుపాను, కరువు బాధితులను ఆదుకోవాలని ఆందోళన



విశాఖలో నిరసన తెలుపుతున్న నాయకులు

విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో అటు కరువు, ఇటు తుపాను వల్ల దెబ్బతిన్న వారిని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు డిమాండ్ చేశారు. తుపాను బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పద్మనాభం, భీమిలి, ఆనందపురం తదితర రూరల్ ప్రాంతాల్లో తీవ్రంగా పంట నష్టం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు వై.కొండయ్య, ఎంసిపిఐ నాయకులు కె.శంకర్రావు, ఆప్ నాయకులు గౌరీ శంకర్రావు, డాక్టర్ సీతల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, జి.రాంబాబు, క్షేత్రపాల్ పాల్గొన్నారు.

అనకాపల్లి : తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యాన గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్ర కరువు విలయతాండవం చేస్తున్న సందర్భంలో గోరుచుట్టు మీద రోకలి పోటులా మిచౌంగ్ తుఫాను వచ్చి రైతులను నట్టేట ముంచిందన్నారు. ధర్నా అనంతరం డిఆర్‌ఒకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజాన దొరబాబు, గొల్లు గురుబాబు, బందుల భద్రం, సుబ్బలక్ష్మి, శివలంక కొండలరావు పాల్గొన్నారు.

విన్నపాలు వింటూ..

(మొదటి పేజీ తరువాయి..) వారిలో ఎక్కువ మంది విద్యార్థులే వున్నారు. పాదయాత్రలో లోకేష్‌తో పాటు టిడిపి, జనసేన యలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు ప్రగడ నాగేశ్వరరావు, సుందరపు విజయ్ కుమార్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఉన్నారు. గురువారం లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 14.4 కిలోమీటర్లు సాగింది. మొత్తంగా 222వ రోజుకు చేరుకుని 3074 కిలోమీటర్ల మైలురాయిని అందుకుంది.

అంగన్‌వాడీల పోరాటానికి మద్దతు

ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలను వేధించడం దారుణమని, అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు బద్దలుగొట్టే అధికారం ప్రభుత్వానికి ఎవరిచ్చారని లోకేష్ ప్రశ్నించారు. ఆయనకు యలమంచిలి మండలం లైన్ కొత్తూరు సమీపంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రతినిధులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలపై వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, యూనియన్లతో చర్చించి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు.

పాడి రైతులకు ప్రోత్సాహకాలు

పాడి రైతులకు గతంలో అమలు చేసిన ప్రోత్సాహకాలు అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. యలమంచిలి మండలం లైన్ కొత్తూరులో రైతుల సమస్యలపై ఆయన స్పందిస్తూ అధికారంలోకి వస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామానికి 24 గంటలూ మంచినీరు అందిస్తామన్నారు.

జగన్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని లోకేష్ అన్నారు. యలమంచిలి వై జంక్షన్ వద్ద కట్టుపాలెం, సోమలింగపాలెం గ్రామస్తులు లోకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పంచాయతీలు, మున్సిపాలిటీల్లో బ్లీచింగ్ చల్లడానికి చిల్లిగవ్వ లేకుండా చేసిందన్నారు. జగన్ ప్రభుత్వానికి పన్నులపేరుతో ప్రజలను అడ్డగోలుగా దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ స్థానిక సంస్థల అభివృద్ధిపై లేదన్నారు. యలమంచిలిలో ఫ్లైఓవర్ బ్రిడ్జి పూర్తిచేసి పట్టణ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తొలగిస్తామని హామీ ఇచ్చారు.

గ్రూప్ 1, 2 నోటిఫికేషన్ వయో పరిమితి పెంచాలని లేఖ

గ్రూప్ 1, 2 ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ వయోపరిమితి పెంచాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం లేఖ రాశారు. వార్షిక జాబ్ క్యాలెండర్ జారీ చేయడంలో విఫలమైనందున తాజా నోటిఫికేషన్‌లో గరిష్ట వయోపరిమితిని 44 ఏళ్లకు పొడిగించాలని డిమాండ్ చేశారు.

రుషికొండలో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నగరంలోని రుషికొండ ప్రాంతంలో కేంద్ర పర్యావరణ సాంకేతిక నిపుణుల బృందం గురువారం ఉదయం 11 గంటల సమయంలో పర్యటించింది. మూడు కార్లలో కమిటీ కొండపైకి వెళ్లి రెండు గంటల పాటు పరిశీలన జరిపింది. అక్కడ నిర్మాణంలో ఉన్న భవంతులన్నింటిలో కమిటీ సభ్యులు కలియదిరిగారు. వృక్షాల గురించి ఆరా తీసినట్లు తెలుస్తోంది. మీడియా సిబ్బందికి తారసపడకుండా రహస్యంగా ఈ పర్యటన సాగడం గమనార్హం. కార్లలో కొండపైకి వెళ్లిన కేంద్ర బృందం పలు విషయాలను అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని, సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నట్లు భోగట్టా. ఎంత వరకూ నిర్మాణాలు వచ్చాయి ? ఇంకా ఎంత పని మిగిలి ఉంది ? కొండపై భాగంలో పర్యావరణ పరిస్థితులు ఎలా ఉన్నాయి ? అన్న విషయాలను మదించినట్లు తెలుస్తోంది.

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు సీనియర్ సివిల్ జడ్జి కమ్ 8వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జి, గాజువాక

IA 6/2018 O.S.331/2015

Between :

పెద్దు లక్ష్మి రాధికా - వాది

And

కొరుపోలు నారాయణరావ్ వగైరాలు - ప్రతివాదులు

ప్రతివాదులకు నోటీసు

1) కొరుపోలు భవానీ, **w/o** నారాయణరావ్ r/at D.no.5-77-33, పాత గాజువాక, విశాఖపట్నం -26

2) కొరుపోలు ఉమ D/o నారాయణరావ్, r/at D.no.5-77-33, పాత గాజువాక, విశాఖపట్నం -26

3) కొరుపోలు ధనకుమార్, S/o నారాయణరావ్, r/at D.no.5-77-33, పాత గాజువాక, విశాఖపట్నం -26.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం **తేది: 22-1-24** వాయిదా వేసినారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10.30లకు స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరై వాదనలు చేసుకోవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీ పరోక్షమున తీర్మానించడమగును.

కె.వి.స్వామి
అడ్వకేట్
డోర్ నెంబరు 26-46-2/1,
చైతన్యనగర్, పాత గాజువాక, విశాఖపట్నం
సెల్ : 9948295935

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE : AT VISAKHAPATNAM
I.A.262/2021 in O.S. 813/2016

Between:
Mr. Goka Pydi Raju
Resapuvanipalem,
Visakhapatnam-13 ...Plaintiff
And:
Mr. Bora Appa Rao (Died) and 3 others ...Defendant
To
R4... Smt. Bora Venkata Lakshmi @ Joshna, D/o. Late Bora Appa Rao, C/o Bora Srinu D.No. 9-13-75/7/1, Sivanandapuram, New Resapuvanipalem, Vsiakhapatnam-53013.

NOTICE

Please take notice that the Honourable Court was pleased to order notice to you in the above matter through this publication as the above plaintiff filed the above suit for partition and filed petition to add you as party as you are legal heir of late Bora Apparao.Therefore you are hereby called upon to appear before this Honourable Court on **29-12-2023**; at 10.30 A.M., personally or through an Advocate. If you fail to appear before this Honourable Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed against you.

Sri. N.S.V.REDDY
Advocate,Venumahdavi Villa,
N.G.G.O's Colony Akkayapalem,
Visakhapatnam-16
Visakhapatnam
Dt.14-12-2023
Cell : 9393102036

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE : AT VISAKHAPATNAM
I.A.261/2021 in O.S. 813/2016

Between:
Mr. Goka Pydi Raju
Resapuvanipalem,
Visakhapatnam-13 ...Plaintiff
And:
Mr. Bora Appa Rao (Died) and 3 others ...Defendant
To
R4... Smt. Bora Venkata Lakshmi @ Joshna, D/o. Late Bora Appa Rao, C/o Bora Srinu D.No. 9-13-75/7/1, Sivanandapuram, New Resapuvanipalem, Vsiakhapatnam-53013.

NOTICE

Please take notice that the Honourable Court was pleased to order notice to you in the above matter through this publication as the above plaintiff filed the above suit for partition and filed petition to add you as party as you are legal heir of late Bora Apparao. Therefore you are hereby called upon to appear before this Honourable Court on **29-12-2023**; at 10.30 A.M., personally or through an Advocate. If you fail to appear before this Honourable Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed against you.

Sri. N.S.V.REDDY
Advocate,Venumahdavi Villa,
N.G.G.O's Colony Akkayapalem,
Visakhapatnam-16
Visakhapatnam
Dt.14-12-2023
Cell : 9393102036

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE : AT VISAKHAPATNAM
I.A.260/2021 in O.S. 813/2016

Between:
Mr. Goka Pydi Raju
Resapuvanipalem,
Visakhapatnam-13 ...Plaintiff
And:
Mr. Bora Appa Rao (Died) and 3 others ...Defendant
To
R4... Smt. Bora Venkata Lakshmi @ Joshna, D/o. Late Bora Appa Rao, C/o Bora Srinu D.No. 9-13-75/7/1, Sivanandapuram, New Resapuvanipalem, Vsiakhapatnam-53013.

NOTICE

Please take notice that the Honourable Court was pleased to order notice to you in the above matter through this publication as the above plaintiff filed the above suit for partition and filed petition to add you as party as you are legal heir of late Bora Apparao. Therefore you are hereby called upon to appear before this Honourable Court on **29-12-2023**; at 10.30 A.M., personally or through an Advocate. If you fail to appear before this Honourable Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed against you.

Sri. N.S.V.REDDY
Advocate,Venumahdavi Villa,
N.G.G.O's Colony Akkayapalem,
Visakhapatnam-16
Visakhapatnam
Dt.14-12-2023
Cell : 9393102036

IN THE HON'BLE COURT OF THE FAMILY JUDGE CUM V ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
F.C.O.P. 839/2022

Between:
Bodduru Mary Aseervadh ...Petitioner
And
1) Bodduru Jaya Kumar
2) Bodduru Ramana Kumari ...Respondents

NOTICE

To,
R-2: Bodduru Ramana Kumari, W/o. late Prem Kumar, Christian, aged about 46 years, R/at D.No.14-296/1, Lakshmi Nagar, Gopalapatnam,Visakhapatnam-27.

Please take notice that the above F.C.O.P.839/2022 filed by the petitioner against the respondent to grant custody of the minor child viz., Bodduru David Raj, S/o. Jaya Kumar born on 22-06-2013 to the petitioner and appoint her as guardian on such terms and conditions and the matter stands posted to **20-12-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-12-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

T. ANANDA RAO
Advocate,Visakhapatnam
Cell : 9949251626.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A. 294/2023 IN E.P.42/2020 IN O.S.182/2014

Between:
Majeti Sai Ram ...Petitioner/Decree Holder
And:
Mantri Suryaprakash & others ...Respondents/Judgment debtors
To
1ST JDR/1ST RESPONDENT
Mantri Suryaprakash, S/o Prasadarao, Hindu, aged 48 years, fancy business, residing at Flat No.2, 2nd floor, Sree Harsha Enclave, Nagavamsapu veedhi, Anakapalli, Anakapalli District.

NOTICE

పై నెంబరు **E.A.294/2023** గల పిటిషనను ఇందలి పెటిషనర్ పై నెంబరు అమలులో పాటదారుడు డిపాజిటు చేసిన సొమ్ములో అమలు తాలుకా మొత్తము ను చెక్కు ద్వారా ఇప్పించ కోరి దాఖలు చేయగా సదరు పిటిషనులో మీకు నోటీసు నిమిత్తం **తే 28-12-2023**దీకి వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో ఉదయం **గం 10-30 ని.లకు** హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందు మూలంగా తెలియపరచడమైనది.

తే.12-12-2023
అనకాపల్లి

రెడ్నం దుర్గా ప్రసాద్
అడ్వకేటు, అనకాపల్లి
Cell : 9849506151

సంక్షేమంలో ఏపి ఆదర్శం



వైసిపి పథకాల కిట్‌ను అందజేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి -తగరపువలస : సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందనిఎమ్మెల్యే ము త్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. జివిఎ సి రెండో వార్డు, ఆదర్శనగర్‌లో గురు వారం 'ఏపికి జగన్ ఎందుకు కావాలి ' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి పెదబాబు, మాజీ కౌన్సిలర్ కొప్పల రమేష్, పార్టీ నాయకులు ఎస్ కరుణాకర రెడ్డి, ఎస్ భాస్కరరెడ్డి, బి హరికిరణ్ రెడ్డి పాల్గొన్నారు

మాధవధార : జివిఎంసి 50వ వార్డు మాధవధార వద్ద స్థానిక కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, సచివాలయం వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు, జిల్లా జనరల్ సెక్రటరీ ఎం.లక్ష్మీ, వార్డు నాయకులు పి.సునీత, బాగాతి విజయ్, తిరుమలరావు, రాజు, రామ్మోహన్, నారాయణస్వామి, పొన్నాడ అప్పారావు, ధనుంజయ స్వామి, రమేష్, త్రినాధ్, చిరంజీవి, వదంత, హరిబాబు, రామారావు, వేణు, మురళి, లోవరాజు, రత్నం, సోని, మాధవ యువజన సమాజం సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ములగాడ: జివిఎంసి40వ వార్డులో పలు అభివృద్ధి పనులకు పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ శంకుస్థాపన చేశారు. ఎకెసి కాలనీలో రూ.1.20కోట్లతో అభివృద్ధి పనుల చేపట్టామన్నారు. వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు (జీఎన్ఆర్) ఆధ్వర్యంలో వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి -మధురవాడ: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిఎం పాలెం ఎస్ఐ సుదర్శన్ సూచించారు. గురువారం. మధురవాడ పరిసర ప్రాంతాల్లోని కె-1, కె-2, ఎం-1, ఎం-2 కాలనీల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. యువతకు మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.కాలనీలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పిఎం.పాలెం పోలీస్ స్టేషనుకు సమాచారం అందించాలని సూచించారు.

టెన్త్ పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి -మధురవాడ : సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర హాస్టళ్లలోని విద్యార్థులకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయడంపై సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు కె. రామారావు, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి బి. శ్రీనివాసరావు గురువారం అవగాహన కల్పించారు. విశాఖపట్నంలో మధురవాడ, ఆనందపురం, భీమిలి, పెందుర్తి, గాజువాక, చిట్టివలస వసతి గృహాల్లోని 88 మంది టెన్త్ విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు.కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ అధికారి రూపావతి, డైట్ ప్రిన్సిపాల్ తిరుమల చైతన్య,సైకాలజిస్ట్ డాక్టర్ విజయభాస్కర్, యోగా టీచర్ సరోజిని, జి.రమాదేవి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

నేడు గోస్తనీ వంతెనకు శంకుస్థాపన

ప్రజాశక్తి- పద్మనాభం: మండలంలోని పాండురంగ పంచాయతీ గోస్తనీ నదిపై వంతెన నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం 3గంటలకు ఉత్తరాంధ్ర వైసిపి సమన్వయకర్త వైవి.సుబ్బారెడ్డి స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేస్తారని వైసిపి మండల అధ్యక్షుడు కె.లక్ష్మణరావు తెలిపారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్వగ్రామం పాండ్రంగి ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చేలా వంతెన నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

వాడీవేడిగా అప్పన్న ట్రస్ట్ బోర్డు సమావేశం

పలు అంశాలు ఆమోదం.. 2024 సంవత్సరపు కేలెండర్ ఆవిష్కరణ



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ అశోక్‌గజపతిరాజు

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీకృష్ణాపురం సమీపంలోని నృసింహవనంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త చైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు అధ్యక్షతన జరిగిన సింహాచల దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం గురువారం వాడీవేడిగా సాగింది. 27 అంశాలతో కూడిన అజెండాను సభ్యుల ముందు ఇఒ షింగాల శ్రీనివాస్‌మూర్తి ఉంచగా,.అజెండాలో లేని అంశాలను సభ్యులు ప్రస్తావించడంతో చైర్మన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కొద్దిసేపు దీనిపై వాగ్వాదం జరగగా, అజెండాలోని అంశాల తర్వాతే మిగిలిన అంశాలను చర్చిద్దామని చైర్మన్ స్పష్టం చేయడంతో దానిపై చర్చ జరిగింది. కొద్దిసేపు తర్వాత చర్చ మళ్లీ పక్కదోవ పట్టడంతో చైర్మన్ రూల్స్ పాటించాలంటూ అసహనం వ్యక్తం చేశారు. సాంస్కృతిక పాఠశాల ఉపాధ్యాయుల భర్తీ వెంటనే చేపట్టాలని సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఎయిడెడ్ స్కూల్స్ అంశంపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావించారు. సెల్‌ఫోన్లు, బ్యాగులు భద్రపరిచే కేంద్రం వద్ద నిబంధన విరుద్ధంగా అధిక ధరలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సభ్యులు ప్రశ్నించారు. శ్రీదేవి కాంప్లెక్స్‌లో దుకాణాల వేలంపై కొందరు సభ్యులు అభ్యంతర వ్యక్తం చేస్తూ, మళ్లీ వేలం నిర్వహించాలని డిమాండ్ చేశారు ఇంజనీరింగ్ విభాగం పనులపై అంశాలు చర్చకు వచ్చాయి టోల్‌గేట్ బహిరంగవేలంపై కొందరుఅభ్యంతరం వ్యక్తం చేయగా, మెజార్టీ సభ్యులు నిర్ణయం మేరకు చర్యలుంటాయన్నారు. గడిచిన మూడు నెలల్లో అధికారులు రూ.1.80కోట్ల బకాయి వసూలు చేసినట్లు సభ దృష్టికి తెచ్చారు. 2024 కేలండర్‌ను ఆవిష్కరించారు.

ఉమ్మడి అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

ప్రజాశక్తి -మధురవాడ : పరస్పర సహకారంతో ప్రజా సమస్యలపై పోరాటం, ఉమ్మడి అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా టిడిపి, జనసేన ముందుకు వెళుతుందని టిడిపి విశాఖ పార్లమెంటరీ ఇన్‌ఛార్జి శ్రీభరత్ అన్నారు. గురువారం ఎండాడ జనసేన కార్యాలయంలో ఆ పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోశ్రీ భరత్ మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీల బలోపేతం, రానున్న ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా రెండు పార్టీల కార్యకర్తలు పనిచేయాలన్నారు. పవన్‌కల్యాణ్ ప్రసంగాలంటే తనకు ఎంతో ఇష్టమని, ఒక నాయకునిగా ఆయన మొదటిస్థానంలో ఉంటారన్నారు. జనసేన నేత సందీప్ మాట్లాడుతూ, ఈ నెల 20న యువగళం సభను విజయవంతానికి రెండుపార్టీల శ్రేణులు కృషి చేయాలన్నారు. దీనిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బివి.కృష్ణయ్య, శాఖర శ్రీనుబాబు, నక్క శ్రీధర్, నాగోతి నరసింహనాయుడు, ఒమ్మి దేవియాదవ్, పోతిన అనురాధ, పి. భువనేశ్వరి, బాలాజీ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు అవగాహన



జీవన నైపుణ్య నిపుణుడు జెట్లీకి సత్కారం

ప్రజాశక్తి -ఆనందపురం : లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయడం వల్ల మెరుగైన జీవితం, బంగారు భవిష్యత్ సిద్ధిస్తుందని ప్రముఖ జీవన నైపుణ్యాల నిపుణులు జెట్లి దొంతల అన్నారు. గురువారం రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గోల్ సెట్టింగ్‌పై శిక్షణనిచ్చారు. బెహరా పాలిటెక్నిక్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, అమ్మనాన్నలను సేవించడం ఉత్తమమైన జీవన విధానమన్నారు. టీనేజీలో మానసిక సంఘర్షణలు , ఆలోచన ప్రవర్తనలో వచ్చే మార్పులు, వాటిపట్ల అప్రమత్తతపై వివరించారు. ,కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిన బెహరా చైతన్యకు, మేము సైతం సొసైటీ సభ్యులకు పాఠశాల హెడ్‌మిస్ట్రెస్ నాగమణి కృతజ్ఞతలు తెలిపారు. ట్రైనర్ జట్లి దొంతలను సన్మానించారు. ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ధనుంజయ్, బెహరా విద్యాసంస్థ లు తరపున గణేష్, గంగ ప్రసాద్, మేము సైతం సొసైటీ సభ్యులు దేవుడు బాబు పాల్గొన్నారు.



పాడైన వరిపైర్లను పరిశీలిస్తున్న రాజాబాబు,టిడిపి నేతలు

పాడైన పంటలను పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో తాటితూరులో నేల వాలిన వరి పంటను టిడిపి నియోజక వర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాజబాబు డిమాండ్ చేశారు. టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు బోర బంగారురెడ్డి, తెలుగు మహిళ నాయకులు రత్నం పాల్గొన్నారు

స్వయంఉపాధిపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-ఆనందపురం : యువత స్వయంఉపాధిపై దృష్టి పెట్టాలని రాజకీయనేత అక్కరమాని రామానాయుడు పద్మావతి అన్నారు గురువారం ఆనందపురం కూడలి, వేములవలసలో క్వీన్ ఛాయిస్ బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించారు వ్యాపారాభివృద్ధి చెందాలని షాప్ నిర్వకురాలు తమ్మిన ప్రియాంక, నర్సింగరావులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జీర్ సుజాత, ఇల్లిపిల్లి సత్య పాల్గొన్నారు



దుకాణాన్ని ప్రారంభిస్తున్న రామానాయుడు, పద్మావతి

చిత్రలేఖనంలో 'వండర్ కిడ్స్' ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్

ప్రజాశక్తి-ములగాడ: రంగోత్సవ్ సెలబ్రేషన్స్‌లో భాగంగా ముంబయిలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్ పోటీలలో గాజువాక స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ బాలబాలికలు బంగారు పతకాలు సాధించారు. ఆరోతరగతి విద్యార్థిని మౌసమితోపాటు పలువురు విద్యార్థులు చిత్రలేఖనంలో మూడు బంగారు పతకాలు, ఐదు కాంస్యం, మూడు కన్సోలేషన్ బహుమతులు గెలుపొందారు. విజేతలతోపాటు డ్రాయింగ్‌టీచర్ శ్రీనివాస్, మనోహర్‌లను స్కూల్ డైరెక్టర్ మల్లా రామనాయుడు, ప్రిన్సిపల్ మల్లా వాణిశ్రీ అభినందించారు. ఉపాధ్యాయులు శిరీష, సంతోషి, సూర్యకళ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- తగరపువలస : చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 11కెవి చిట్టివలస టౌన్ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా 15న శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ మూడో జోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి ప్రసాదరావు తెలిపారు. ఆదర్శనగర్, కొత్తపేట, గణేష్ థియేటర్ రోడ్డు, సప్తగిరి లేఅవుట్, మీ సేవా కేంద్రం దిగువ ప్రాంతం, సంతపేట, గొల్ల వీధి, మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

భీమునిపట్నం : వేములవలస, వెల్లంకి 11కెవి ఫీడర్‌లైనును తాకేలా ఉన్న చెట్టు కొమ్మల తొలగింపు, ఇతర నిర్వహణ, మరమ్మతుల నేపథ్యంలో ఈనెల 15న శుక్రవారం జివిఎంసి నాలుగోవార్డు జెవి అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఆపరేషన్స్ ఎఇఇ శేఖరయ్య తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

పిఎం పాలెం: ఎపిఇపిడిసిఎల్ మూడవ.జోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బక్కన్నపాలెం 11కెవి హెచ్‌పిసిఎల్ ఫీడర్‌లో విద్యుత్ లైన్ల నిర్వహణ, మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పిఎం పాలెం సబ్ స్టేషన్ ఎఇఇ మండల అప్పల నాయుడు తెలిపారు. హెచ్‌పిసిఎల్ లేఅవుట్, సౌండ్ అండ్ సౌండ్ లేఅవుట్, దుర్గమ్మ ఆలయం, తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫంరాకు అంతరాయం ఉంటుందన్నారు.

గ్రామాల్లో ఆర్‌ఎంపిల వైద్యసేవలు కీలకం



మాట్లాడుతున్న జంగం జోషి

ప్రజాశక్తి-ఆనందపురం: గ్రామీణప్రాంతాల్లో ఆర్‌ఎంపిల సేవలు ఎంతో కీలకమని ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి అన్నారు. గురువారం మండలంలోని భీమన్న దొరపాలెంలో గ్రామీణ వైద్యుల ఆవశ్యకతపై ప్రజా వేదిక, గ్రామసభ నిర్వహించారు. స్థానిక ఆర్‌ఎంపి వైద్యుడు మజ్జి శంకర్ సహకారంతో నిర్వహించిన సభలో రాష్ట్ర ఆర్‌ఎంపి ఫెడరేషన్ ముఖ్య సలహాదారులు. ఐఎంఎ డాక్టర్ ఎన్ఎల్.రావుసర్పంచ్ బంటు కుమారిచిన్న, ఆర్‌ఎంపి మండల ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, జోనల్ కార్యదర్శి సుగుణేశ్వరి, జి.రఘు, పడాల వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు. బి.సత్తిబాబు, మాజీ సర్పంచ్. జోగా నాగరాజు, ఉపాధ్యక్షులు మల్లి దేవుడు, స్కూల్ చైర్‌పర్సన్ రాంబాబు, మాజీ ఉపాధ్యక్షులు మల్లి దేవుడు పాల్గొన్నారు.

'ఉక్కు' గనుల లీజును పునరుద్ధరించాలి

స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షుడు అయోధ్యరాం

ప్రజాశక్తి -ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన గనుల లీజులను తక్షణమే పునరుద్ధరించాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్టీల్ సిఐటియు కార్యాలయంలో ఐ.లోకేష్ అధ్యక్షతన నిర్వహించిన నూతన కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన గర్భం మాంగనీస్, సారిపల్లి ఇసుక రీచ్‌లను తక్షణం పునరుద్ధరించేలా సిఎం జగన్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులను కేటాయించని పరిస్థితుల్లో బయట మార్కెట్‌లో ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి వస్తోందని, వీటి వల్ల వచ్చే నష్టాలను స్టీల్‌ప్లాంట్‌పై నెట్టేయడం దుర్మార్గమన్నారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ పూర్తిస్థాయి ఉత్పత్తితోనే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు లాభాలు వస్తాయన్నారు. ఇఐఐఎల పేరుతో స్టీల్‌ప్లాంట్‌లోని జిందాల్‌ను అనుమతిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. బ్లాస్ట్ ఫర్నేస్-3ను తక్షణం ప్రారంభించేలా స్టీల్ యాజమాన్యం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న అయోధ్యరాం

స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు యాజమాన్యం అనాలోచిత చర్యలతో ఉద్యోగులు, కార్మికులు, ఒప్పంద కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇదే వైఖరి కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో స్టీల్ సిఐటియు ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, పుల్లారావు, రాజా, దాసరి శివ, అప్పలరాజు, అధిక సంఖ్యలో నూతన కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రైల్వే వ్యాగన్ వర్కర్స్ ధర్నా



రైల్వే వ్యాగన్ వర్కర్ల ధర్నాలో సిఐటియు నేతలు

ప్రజాశక్తి -గాజువాక: తమ సమస్యల పరిష్కారానికి రైల్వే వ్యాగన్ వర్కర్స్ ధర్నా మూడోరోజు గురువారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్షుడు కెఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఏడుగురు కార్మికులను తొలగించడం, కనీస వేతనాలు అమలు చేయకపోవడం, పనిప్రదేశంలో భద్రత లేమి ఇతర సమస్యలపై కనీస చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. పనిని బట్టి డిజిగ్నేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన తీవ్రతరం చేయక తప్పదని హెచ్చరించారు. రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాంబాబు మాట్లాడుతూ రైల్వే అండర్ టేకింగ్‌లో ఉన్న వర్క్‌షాప్‌లోనే కనీస వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి, అందరికీ ఏకరీతిన ఇవ్వాలని కోరారు. కార్మికులపై వేధింపులను ఆపాలని, తొలగించిన వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో యూనియన్ నేతలు ఎ.అవతారంరాజు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కరాటే విజేతలకు అభినందన


పతకాలు సాధించిన బాల బాలికలతో సర్పంచ్, ఎంపిటిసి


ప్రజాశక్తి -భీమునిపట్నం : జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్, మేయర్ కప్ -2023 పోటీల్లో సత్తాచాటి, పతకాలను కైవసం చేసుకు న్న మండలంలోని బోడమెట్టపాలెం క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన కోచ్‌ను గురువారం గ్రామంలో అభినందించారు. ఇటీవల విశాఖ నగరంలో డీసెంట్ షొటొకాన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన అండర్-11 బాలబాలికల జాతీయస్థాయి కరాటే పోటీల్లో అక్కరబోయిన యశస్విని, లొడగల నిరీష, బొట్టా శశిధర్ బంగారు, వెండి పతకాలను సాధించగా, బొట్టా రోహిత్, దువ్వు భార్గవి బంగారు, కాంస్య పతకాలు సాధించారు. లొడగల భాస్కరరావు, వారాది నవీన్ వెండి పతకాలు సాధించినట్లు కరాటే చీఫ్ కోచ్ ఎ శరత్‌బాబు తెలిపారు. విజేతలను అభినందించిన వారిలో సర్పంచ్ ముద్దాడ అప్పయ్యమ్మ, దాకమర్రి ఎంపిటిసి చెల్లూరి నగేష్ బాబు, స్థానికులు ముద్దాడ సూరప్పుడు, రేగాని రాములమ్మ ఉన్నారు.

ఉపాధి కోల్పోయిన వారికి నిత్యావసరాలు


నిత్యావసర సరుకులు అందుకున్న కార్మికులతో ఆలివర్ రాయి

ప్రజాశక్తి -తగరపువలస : అగ్నిప్రమాదంలో మెయిన్‌రోడ్డు లోని జశ్వంత్ రెడీమేడ్ వస్త్ర దుకాణం దగ్ధంతో ఉపాధి కోల్పోయిన అందులో పనిచేస్తున్న 29 మంది కార్మికులకు కేథరిన్ విద్యాసంస్థల అధినేత, సామాజికవేత్త ఆలివర్ రాయి తన సొంత నిధులు రూ 50 వేలతో సమకూర్చిన నిత్యావసర సరుకులను గురు వారం పాఠశాల ప్రాంగణంలో అందజేశారు. ఐదుగురికి తమ సంస్థలో ఉపాధి కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. తమకు సాయం అందించిన ఆలివర్‌రాయ్‌కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

18న యువగళం ముగింపు .. 20న ఎన్నికల శంఖారావం


మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక : ఈనెల 18న లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు, 20న ఎన్నికల శంఖారావాన్ని ప్రారంభిస్తున్నట్లు విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ, 18న స్టీల్‌ప్లాంట్ కార్మికులకు సంఘీభావం, అనంతరం పైలాన్ వద్ద ముగింపు ఉంటుందన్నారు. తర్వాత భోగాపురం పోలిపల్లి గ్రామంలో ఎన్నికల శంఖారావం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్దఎత్తున కార్మికులు, ప్రజలు, టిడిపి శ్రేణులు పాల్గొని జయప్రదంచేయాలని కోరారు.. నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్రకార్యదర్శులు పుచ్చా విజయ్‌కుమార్. బోండా జగన్,కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, మొల్లి ముత్యాలనాయుడు, పులి వెంకటరమణారెడ్డి, విల్లి రామ్మోహన్‌కుమార్, కోగంటి లెనిన్‌బాబు. అనంతలక్ష్మి. టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు..

బాక్సింగ్ పోటీల ట్రోఫీ ఆవిష్కరణ


ట్రోఫీని ఆవిష్కరిస్తున్న వైవి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి- సీతమ్మధార : ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 19న ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఆర్‌కె.బీచ్‌లో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి నిర్వహిస్తున్న బాక్సింగ్ పోటీల ట్రోఫీని వైసిపి ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిసిసి చైర్ పర్సన్ శోభ స్వాతిరాణి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెసిఎస్ మన్యం పార్వతీపురం జిల్లా ఇంఛార్జి గణేష్ ,ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఎంఎస్ఎస్. శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ అమ్మోరు, స్టేట్ కోచ్ వాసు, జాయింట్ సెక్రటరీ సునీల్, రాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి


విసతులు స్వీకరిస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కెకె రాజు గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా విని, అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు.

గోవిందమ్మకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న సిపిఎం నేత జగ్గునాయుడు, తదితరులు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 59వ వార్డు నెహ్రూనగర్, ర్ 62వ వార్డు త్రినాథపురం, దుర్గానగర్, 63వ వార్డు క్రాంతినగర్, చింతల్లోవల్లో సిపిఎం సభ్యురాలు, ఐద్వా నేత టి.గోవిందమ్మ ఐదవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గోవిందమ్మ చిత్రపటానికి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ, త్రినాథపురంలో మహిళా సంఘంలో చేరిన గోవిందమ్మ, మహిళలతోపాటు, స్థానిక సమస్యల పరిష్కారానికి ముఖ్యంగా పేదలకు ఇళ్లస్థలాలు, పట్టాలు మంజూరుకు అనేక పోరాటాలు చేశారన్నారు. సిపిఎంలో చేరి ప్రజా సమస్యలపై తుదిశ్వాస విడిచే వరకు పనిచేశారన్నారు. గోవిందమ్మ పోరాట స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడదామని పిలుపునిచ్చారు. గోవిందమ్మ వర్ధంతి సభలో సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, ఎన్.శ్రీనువాసరావు, పివి.భాస్కరరావు, కె.పెంటారావు, వాసు, ఆదినారాయణ, గంటా సత్యనారాయణ, హరి, నీలయ్య, పైడిరాజు, బి.రాంబాబు, కె.రమణ, డి రాము, యు రాజు, లక్ష్మి, దుర్గ, పద్మ, ఐద్వా మల్కాపురంజోన్ కార్యదర్శి ఆర్.విమల, పుణ్యవతి, వరలక్ష్మి, అరుణ, గోవిందమ్మ భర్త అప్పారావు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థిక సాయం


ఆర్థికసాయం చెక్కు, నగదు అందిస్తున్న పాఠశాల ప్రతినిధులు

ప్రజాశక్తి- పద్మనాభం : బోన్‌మారో కేన్సర్ వ్యాధితో బాధపడుతూ, విశాఖలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొత్తవలస మండలంలోని చిన్నరావుపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద నివాసముంటున్న బూసాల సునీతదేవికి పద్మనాభం మండలం కొత్త కొవ్వాడలోని సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల, జామి మండలం అలమండలోని ఆ పాఠశాల బ్రాంచి యాజమాన్యంతో పాటు సిబ్బంది, విద్యార్థులు సేకరించిన రూ 50 వేలు చెక్కును, రూ 4 వేలు నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

బాధితునికి ఎల్‌కెజి, ఒకటో తరగతి చదువుతున్న ఇద్దరు కుమార్తెలకు తమ పాఠశాలలో ఉచిత విద్యను అందిస్తామనిపాఠశాల యాజమాన్య ప్రతినిధులు రుద్రరాజు విజయరామరాజు, వాడపల్లి సాయికష్ణంరాజు, మాదిరెడ్డి జగదీష్ ప్రకటించారు. కార్యక్రమంలో చిన్నరావుపల్లి పంచాయతీ సర్పంచ్ బూసాల దేవుడుబాబు, అధ్యాపకులు ప్రియాంక, రమా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'దమయంతి'లో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు

ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కొంచాడ కామేష్

ప్రజాశక్తి- విశాఖపట్నం : కంచరపాలెం ఊర్వశి జంక్షన్‌లో దమయంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ ప్రాంతంలో లేని స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి చైర్మన్ ఎండోస్కోపిక్ న్యూరో సర్జరీ స్పెషలిస్ట్ డాక్టర్ కొంచాడ కామేష్ తెలిపారు. దుర్గా ఆసుపత్రిని 50పడకల దమయంతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్పుచేసిన తర్వాత ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ప్రత్యేకంగా మాట్లాడారు.

దుర్గా ఆసుపత్రిలో లేని అనేక సౌకర్యాలు, సేవలను దమయంతి ఆసుపత్రిలో 24గంటలూ రోగులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీలో వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. తమ ఆసుపత్రిలో చెవి, ముక్కు, గొంతు విభాగం (ఇఎన్‌టి), స్త్రీ ప్రసూతి విభాగం (గైనకాలజీ), జనరల్ సర్జరీ, చిన్నపిల్లల విభాగం (పీడియాట్రిక్స్), ఊపిరితిత్తుల విభాగం (పల్మనాలజీ), ఎముకలు, కీళ్ల విభాగం (ఆర్థోపెడిక్స్) వంటి స్పెషలిస్ట్ వైద్యసేవలతోపాటు న్యూరో సర్జరీ, కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, కిడ్నీ సమస్యలు (నెఫ్రాలజీ), ప్లాస్టిక్ సర్జరీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలను అధునాతన ఐసియు, యాక్సిడెంట్ అండ్ ట్రామాకేర్, డిజిటల్ ఎక్స్‌రే, అధునాతన ఆపరేషన్ థియేటర్స్‌తో ఆరోగ్యశ్రీ, ఆరోగ్య సురక్ష సేవలను దమయంతి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. తమ ఆసుపత్రిలో సేవలు పొందిన రోగులకు అన్నిరకాల ఇన్సూరెన్స్‌లు వర్తిస్తాయన్నారు. కంచరపాలెం, గవర కంచరపాలెం, అశోక్ నగర్, జ్ఞానాపురం, మాధవధార, మురళీనగర్, శ్రీనివాస్‌నగర్ ,జయభారత్ నగర్ ,ఇందిరానగర్, బర్మా క్యాంప్, మర్రిపాలెం, కరాస తదితర ప్రాంతాల్లో ఎక్కడా లేని


మాట్లాడుతున్న దమయంతి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కామేష్

సదుపాయాలను దమయంతి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 11,12,13 తేదీల్లో రోగులకు ఉచిత కన్సల్టేషన్, ఉచిత రక్తపరీక్షలు, ఇతర వైద్యసేవలతోపాటు మందులపై పదిశాతం రాయితీ కల్పించామని, మున్ముందు తమ ప్రతినెలా ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తామని డాక్టర్ కామేష్ వెల్లడించారు. డాక్టర్ శ్రీనాథ్ ఉన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- సిపిఎం, సిఐటియు జిల్లా నేతలు లోకనాథం, కోటేశ్వరరావు
- 36 గంటల మహాధర్నా ప్రారంభం
- రాత్రి పూట శిబిరంలోనే నిద్ర



అనకాపల్లి కలెక్టరేట్ వద్ద రాత్రి సమయంలో లైట్లు వెలుగులో ధర్నాను కొనసాగిస్తున్న ఆశా కార్యకర్తలు

ప్రజాశక్తి-అనకాపల్లి

30, 40 సంవత్సరాలుగా అతి తక్కువ గౌరవ వేతనాలతో పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆశాల సమస్యల పరిష్కారం కోరుతూ ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక కలెక్టరేట్ వద్ద 36 గంటల మహాధర్నా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకనాథం, కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ జోక్యం ఉండకూడదని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌గా గుర్తించాలని, రికార్డ్స్ లేదా ఆన్లైన్ ఒక పని ఒకసారి మాత్రమే చేయించాలని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, 62 సంవత్సరాల రిటైర్మెంట్ జీవోను వర్తింపజేయాలని, అన్ని సెలవులు అమలు చేయాలని కోరారు. ఏఎన్ఎం హెల్త్ సెక్రటరీల నియామకాల్లో ఆశాలకు వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 36 గంటల దీక్ష శిబిరానికి మధ్యాహ్న భోజన పథకం యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు, కోశాధికారి వి.వి.శ్రీనివాసరావు ఐద్వా రాష్ట్ర అ్యక్షురాలు బి.ప్రభావతి, ఐకెపి రాష్ట్ర అ్యక్షురాలు సిహెచ్.రూపాదేవి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.శాంతి, ప్రధాన కార్యదర్శి ఈ.పార్వతి, కోశాధికారి సూర్యకళ, రాష్ట్ర కార్యదర్శి వి సత్యవతి, కార్యదర్శులు కె.వరలక్ష్మి, బి.రామలక్ష్మి, జయలక్ష్మి, సరోజినీ, రమణమ్మ, అరుణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

సమస్యలపై ఆశాల మహాధర్నా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జివియంసి గాంధీ విగ్రహం వద్ద ఎపి ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యాన 36 గంటల మహాధర్నా గురువారం ప్రారంభమైంది. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.పద్మ, వి.మేరీ మాట్లాడుతూ ఆశా వర్కర్లపై పని భారం పెంచి వేధించడం తగదన్నారు. రికార్డులు సొంత డబ్బులు పెట్టి కొనాలని, సంబంధం లేని ఆన్‌లైన్ వర్క్స్ అన్నీ సొంత ఫోన్లు ద్వారా చేయాలని ఒత్తిడి తేవడం తగదన్నారు. సెలవులు లేకపోవడంతో తాము తీవ్ర అనారోగ్యాలపాలవుతున్నామన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ ఆశాల నియామకాల్లో రాజకీయ జోక్యం తగదన్నారు. ఆశాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అశా వర్కర్లకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కార్యక్రమంలో సీతారత్నం, దయానా, లీలావతి, సరోజిని, సన్యాసి, పైడమ్మ, కనకరత్నం, కుమారి, అనురాధ, అన్నపూర్ణ, సుజాతలతో పాటు సిఐటియు నాయకులు జి.అప్పలరాజు, పి.వెంకటరావు పాల్గొన్నారు.



నాక్ బృందానికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం

ప్రజాశక్తి-చోడవరం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ బందం గురువారం సందర్శించింది. వారికి కళాశాల అధ్యక్షులు డాక్టర్ టి.రాధాకృష్ణ, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ పి కిరణ్ కుమార్, సీనియర్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆధ్వర్యాన ఎసిసి విద్యార్థుల గౌరవ వందనంతో స్వాగతం పలికారు. నాక్ చైర్మన్, మాజీ విసి డాక్టర్ మజాహిల్ కిద్వాయ్, మెంబర్ కోఆర్డినేటర్ పంచాంగదాస్, మెంబర్ డాక్టర్ దీపావన్విత చక్రవర్తి, కళాశాల ప్రిన్సిపాల్ మాజీ డాక్టర్ కే రామచంద్రరావు ఇందులో పాల్గొన్నారు. కళాశాలలోని డిపార్ట్మెంట్లు వారీగా, తరగతి గదులు, ల్యాబ్స్, లైబ్రరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ రూములను సందర్శించి వివిధ రకాల సమాచారాన్ని సేకరించారు. ఆ తరువాత పేరెంట్స్ కమిటీతోను, పూర్వ విద్యార్థుల కమిటీతోను, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి అవసరాలు గురించి తెలుసుకున్నారు. భోజనానంతరం సాంస్కృతి కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎస్ఎం రాఫుద్దీన్, హెచ్ సుధీర్, ఐవివి సత్యవతి, అప్పలనాయుడు, సిహెచ్ జ్యోతి, సూర్యవతి, ఈ సత్యనారాయణ, ఎస్ మల్లిబాబు, టి రాధాకృష్ణ, ఏ కృష్ణారావు, పాల్గొన్నారు.



దిలీప్ చక్రవర్తిని సత్కరించిన పరుచూరి భాస్కరరావు

పరుచూరిని కలిసిన దిలీప్ చక్రవర్తి

ప్రజాశక్తి -అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ నాయకులు బైరా దిలీప్ చక్రవర్తి, ఆయన సోదరుడు బైరా బ్రహ్మ నాయుడు గురువారం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావుని అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాస్కరరావు దిలీప్ చక్రవర్తికి చిరు సత్కారం చేశారు. అలాగే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండల సభ్యులు పాకలపాటి రఘువర్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఆరేటి ప్రకాష్ కూడా పరుచూరి భాస్కర రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, సుగుణాకర్‌రావు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి- కె.కోటపాడు : విశాఖపట్నం ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యాన మండలంలోని కె.జె.పురం గ్రామంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆప్తామెట్రిస్ట్స్ మానస, ప్రమిత్ పాల్, వేణుగోపాల్, షిబా, ఎస్తేర్‌లు ఉచితంగా నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 25 మందికి క్యాటరాక్ట్స ఆపరేషన్లు అవసరాన్ని నిర్ధారించారు. 20 మందికి కళ్లద్దాలను వాడాల్సిన ఆవశ్యకతను గుర్తించారు. మిగతా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంప్ కో-ఆర్డినేటర్ ఆర్.స్వాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ సంతోషి భూపతిదేవ్, ఐ బ్యాంక్ మోటివేటర్ కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

16న వికలాంగులకు ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు ఈనెల 16న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సహాయ ఉపకరణాలు అందజేయడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జెవిబి జగదీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి ఎ.నారాయణస్వామి అనకాపల్లి ఎంపీ బివి.సత్యవతి పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు భారత ప్రభుత్వముచే గుర్తించబడిన ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం (ఆలిమ్ అండ్ కో) హైదరాబాదు వారి ద్వారా సహాయ ఉపకరణాలు ఉచిత సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇదివరలో సదరం కార్యక్రమంలో గుర్తింపు పొందిన వారితో పాటు విభిన్న ప్రతిభావంతులందరూ పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉపకరణాలు కూడా ఇస్తారని తెలిపారు.

తపాలా ఉద్యోగుల నిరసనలు

మూతపడ్డ బ్రాంచ్ పోస్టాఫీసులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

తమ డిమాండ్ల సాధనకై గ్రామీణ తపాలా సేవకులు నిరవధిక సమ్మె చేపట్టారు. జిల్లాలోని ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొనడంతో బ్రాంచ్ పోస్టాఫీసులు మూతపడ్డాయి. బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో ఆర్థిక లావాదేవీలు స్తంభించాయి. ఉత్తర ప్రత్యుత్తరాలు బట్వాడ పంపిణీ కార్యక్రమం నిలిచిపోయింది. సమ్మెలో భాగంగా తపాలా ఉద్యోగులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామీణ డాగ్ సేవకులు విశ్వేశ్వరరావు, లోకేశ్వరరావు, ఉసా అప్పారావు, ఎమ్ఎల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

అనకాపల్లి : కమలేష్ చంద్ర కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేయాలని ఏఐటీయూసీ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మెయిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగిన గ్రామీణ తపాల ఉద్యోగులు నిరవధిక సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవకులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, ఏడో వేతన కమిటీలో అమలుకు నోచుకోని అన్ని డిమాండ్లను అమలు చేయాలని, పని భారం తగ్గించి అదనపు సర్వీసు, ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, టార్గెట్, మేళాల రూపంలో జిడిఎస్, ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాలు వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన శేఖర్, పోస్టల్ సంఘం నాయకులు సూర్యనారాయణ, ఎం. నాగేశ్వర రావు, ప్రసాద్, పాల్గొన్నారు.



కె.కోటపాడులో ర్యాలీ చేస్తున్న తపాలా ఉద్యోగులు


కె.కోటపాడు : గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా కె.కోటపాడు, ఎ.కోడూరు, దేవరాపల్లి సబ్- పోస్టాఫీసుల గ్రామీణ్ డాక్ సేవక్ (జి.డి.ఎస్.)లు గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక సబ్-పోస్ట్ ఆఫీస్ నుండి బజారువీధి మీదుగా మండల కార్యాలయాల వరకూ మెయిన్ రోడ్డుపై ర్యాలీ చేశారు. సివిల్ సర్వెంట్ హెూదా వెంటనే ఇవ్వాలని, సర్వీసు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్స్యూరెన్స్ ఐదు లక్షల రూపాయలకు పెంచాలని, కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిడిఎస్‌లు బండారు ఫణీంద్ర పాత్రుడు, యడ్ల రమేష్, నంది ఫణిశేఖర్, శివ, వేణుగోపాల్, దొగ్గ చంద్రి, నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెబాట పట్టారు. నక్కపల్లి పోస్టల్ కార్యాలయం వద్ద గురువారం తపాలా ఉద్యోగులు నిరసన తెలిపారు. 8 గంటల పని, పెన్షన్ సహా అన్ని ప్రయోజనాలు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు భద్రం, నారాయణరావు, రమేష్, కామేశ్వరి, భాను అను, శ్రావణి, దేవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : స్థానిక పోస్టల్ కార్యాలయం వద్ద గురువారం తపాలా ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు దిలీప్, రమణ, రామం, శిరీష, కుమారి, రమణ, అభిషేక్ పాల్గొన్నారు

యువగళం పాదయాత్రలో నాగజగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో చేపడుతున్న పాదయాత్రలో ఆ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ తదితరులు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన సమస్యలను లోకేష్‌కు జగదీష్ వివరించారు.



పాదయాత్రలో లోకేష్ కలిసి నడుస్తున్న నాగజగదీష్



విద్యార్థులను అభినందిస్తున్న డిఇఒ

కత్తిసాములో డిపిఎన్ విద్యార్థులకు కాంస్య పతకం

ప్రజాశక్తి- కశింకోట : ఈ నెల 10, 11, 12 తేదీల్లో నంద్యాలలో జరిగిన 67వ ఎస్‌జిఎఫ్ అండర్-14 బాల బాలికల కత్తి సాము (ఫెన్సింగ్) పోటీలలో కశింకోట డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.శరత్, పి.జ్యోత్స్న కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం ఎంఆర్‌వి.అప్పారావు గురువారం తెలిపారు. వీరిని హెచ్‌ఎంతో పాటు జిల్లా విద్యాధికారి ఎం. వెంకట లక్షమమ్మ, ఉప విద్యాధికారి పి.అప్పారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేరీ సుజాత, పిడి వి.ప్రభాకర్, ఉపాధ్యాయులు ఆచంట రవి, ప్రభాకర్, రామారావు, సుధారాణి, అప్పారావు, రంగలక్ష్మి తదితరులు అభినందించారు.

అంగన్వాడీ కేంద్రాలు తెరిపించడానికి చర్యలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాలను తెరిపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సిడిపిఓ మంగతాయారు తెలిపారు. కే కోటపాడు, దేవరాపల్లి మండలాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పర్యవేక్షణలో పంచనామా నిర్వహించి తెరిపించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే దేవరాపల్లి, చౌడువాడ, వేచలం గ్రామాలకు సూపర్వైజర్‌లను పంపించినట్లు చెప్పారు.

పంట రుణాలు పూర్తిగా రద్దు చేయాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : తుఫాను కారణంగా పల్లం, మెట్ట భూముల్లో వరి, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిగా బ్యాంకు రుణాలు రద్దు చేయాలని చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు డిమాండ్ చేశారు. కే కోటపాడు మండలంలో వేలాది ఎకరాలు వరి పూర్తిగా నేలమట్టం అయిపోయినా క్షేత్రస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పరిశీలించలేదని పేర్కొన్నారు. చెరకు పంట కూడా దెబ్బతిందన్నారు. మినుము, పెసర తదితర విత్తనాలు పూర్తి సబ్సిడీతో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

బోరు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో ఇంటింటికి తాగునీరు కుళాయిల కొరకు రెండవ బోరువెల్ ఏర్పాటు పనులను గురువారం స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి తాగునీరు కొళాయిలు పథకం ద్వారా నీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ సన్యాసిరావు, బోర్ మెకానిక్ జగన్నాథం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ముసలితల్లి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి- అచ్యుతాపురం : మండలంలోని దుప్పుతురు శివారు ముసలమ్మ పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ముసలి తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకమైన పూజలు చేశారు. ఆలయ ఆవరణలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాతలు కొండ్రపు దేముడు, కొండడు అర్జునలను ఎమ్మెల్యే కన్నబాబురాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశంశెట్టి శంకర్రావు, కె విమలనాయుడు, కె శేషు, పార్టీ సీనియర్ నాయకుడు కోన బుజ్జి, పి వాసు రాజు, నర్మల కుమార్, రాజన్న విజయ్, గంగిరెడ్డి రాము పాల్గొన్నారు.



అమ్మవారి విగ్రహానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

అంగన్వాడీలపై నిర్బంధం సరికాదు

- సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
- సిపిఎం ప్లీనంలో తీర్మానం



ప్లీనం సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి- అనకాపల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని సిపిఎం అనకాపల్లి జిల్లా ప్లీనం డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం పార్టీ జిల్లా ప్లీనం జరిగింది. ప్లీనం ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ నాయకులు గండి నాయనబాబు పతాకావిష్కరణ చేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న అధ్యక్షతన జరిగిన ప్లీనం సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ప్రభావతి, ఎం.అప్పలరాజు, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీలపై నిర్బంధాన్ని ఖండిస్తూ తీర్మానం చేశారు. తీర్మానంలో వివరాలు... జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు తెలంగాణ కంటే అదనంగా వేయి రూపాయలు జీతం ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పింది. సుప్రీంకోర్టు అంగన్వాడి టీచర్లందరికీ గ్రాట్యూటి అమలు చేయాలని తీర్పునిచ్చింది. అంగన్వాడీ టీచర్లపై పని భారం పెరిగింది. నాణ్యమైన ఫోన్లు ఇవ్వడం లేదు. యాప్‌ల పేరుతోను, రాజకీయంగా వేధింపులకు గురి చేస్తున్నారు. వీటన్నిటిని పరిష్కారం చేయాలని ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో గత్యంత లేని పరిస్థితుల్లో అంగన్వాడీలు సమ్మెబాట పట్టారు. ఈ సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతును తెలియజేస్తుంది. మూడు రోజులు నుండి అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం. యూనియన్ నాయకులతో చర్చించి పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్వాడీలపై నిర్బంధాన్ని మోపుతుంది. తోటి స్కీం వర్కర్ల చేతే అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టించి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుట్ర చేస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అంగన్వాడీ నాయకులతో చర్చించి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలి. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ప్రత్యక్షంగా ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఇంధన పొదుపుపై అవగాహన ఉండాలి

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి

ప్రజలందరూ ఇంధన పొదుపుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫ్రిడ్జ్, గీజర్, ఏసీ వాడకంలో ఇంధన పరిరక్షణ చిట్కాలను అందరూ తప్పక అనుసరించాలన్నారు. ఏపిఈపిడిసిఎల్ జిల్లా పర్యవేక్షక ఇంజనీరు ఎల్.మహేంద్ర నాథ్ మాట్లాడుతూ పొదుపు వారోత్సవాలలో భాగంగా ఈ నెల 15న స్వయం సహాయక మహిళా బృందాలకు ఇంధన సంరక్షణ పద్ధతులు, స్టార్ రేటింగ్, గృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని, 16న జిల్లావ్యాప్తంగా విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తామని, 17న విద్యుత్ పొదుపు ఆవశ్యకత-నూతన సాంకేతిక విజ్ఞానం అనే అంశంపై నిష్ణాతులచే ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాపులు నిర్వహిస్తామని, 18న కార్యాలయాల్లో అవగాహన, 19న గ్రామీణ ప్రాంతాలలో జానపద కళాకారులు, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ఇంధన పొదుపు పై ప్రదర్శనలు నిర్వహిస్తామని చెప్పారు. 20న విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి డిఈఈ కే. రాజశేఖర్, కసింకోట డిఈఈ ఎస్.రామకృష్ణ, జిల్లాలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో వివిధ కారణాలతో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం ఎస్పి కెవి.మురళీకృష్ణ ఆర్థిక సాయం అందజేశారు. చోడవరం పోలీస్ స్టేషన్ పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందన ఏఎస్ఐ జి బీమా వెంకటరమణ, నక్కపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ మృతి చెందిన వుమన్ కానిస్టేబుల్ డి.దుర్గా భవాని కుటుంబాలు, వెంకట రమణ కుమారుడు వెంకటేష్, భవాని తల్లి చందక రాధకు ఫ్లాగ్ ఫండ్ నుండి చెరో రూ.25 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, ఏ.ఓ బి.శారద, జూనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- కశింకోట : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఎంపీపీ కలగా లక్ష్మ ఆన్నారు. మండలంలోని జమాదులుపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో నడుస్తుందని చెప్పారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరకరాజ్యలక్ష్మి, ఈఓపిఆర్‌డి ఎన్ రమేష్, వైసిపి మండల అధ్యక్షులు మాలసాల కిషోర్, కరక శేషు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని నునపర్తి గ్రామంలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వైయస్సార్ పార్టీ జెండాను ఆయన చేతుల మీదుగా ఎగరవేశారు. గ్రామంలో చేపట్టిన పలు అభివద్ధి పనులను అందరికీ తెలిసే విధంగా డిజిటల్ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువైద్యశాల భవనాన్ని ఎమ్మెల్యే కన్నబాబు రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో గొంప నరసింహనాయుడు, రెడ్డి నరసింగరావు, వైయస్సార్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దేశం శెట్టి శంకర్రావు, సీనియర్ పార్టీ నాయకులు కోన బుజ్జి, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల పరిశీలన

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గం పరిధి సత్యనారాయణపురంలో నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్న 2,744 టిడ్కో గృహాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ కాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులతో గృహప్రవేశం చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన రోజున గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం సాకారం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన వెంట వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, ఎంపిపి గొర్లి సూరిబాబు, 83వ వార్డు ఇన్చార్జ్ జాజుల రమేష్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న వైసిపి నేత భాస్కరరావు

నూకాలమ్మ ఆలయ మండపానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి ఎస్టీ మోడల్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న నూకాలమ్మ ఆలయ మండపానికి గురువార ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు మాట్లాడుతూ సుమారు 5 లక్షలతో మండపం నిర్మాణ పనులు చేయనున్నట్లు చెప్పారు. స్థానిక నాయకులు గొర్లె సన్యాసినాయుడు (ఫాస్ట్ ఫుడ్ నాయుడు) మరో 25 వేల రూపాయలు విరాళంగా ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపరెడ్డి సింహాచలం నాయుడు, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, వైసిపి నాయకులు గాలి వెంకునాయుడు, గండిపడాల అప్పలరాజు, సోమిరెడ్డి పేరు నాయుడు, ఇట్లా వెంకటపతి, వార్డు మెంబర్లు కొల్లి ఈశ్వరరావు, ఎడ్ల బంగారయ్య, దాసరి లక్ష్మి, వాలేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చోడవరం/ చోడవరం రూరల్ : 'విద్యా, ఉపాధి రంగాల సంక్షోభం - పాలకుల విధానాలు - విద్యార్థి, యువజనుల కర్తవ్యాలు' అనే అంశంపై పిడిఎస్‌ఒ, ఎన్‌వైఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 22న జరుగు రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆయా సంఘాల నాయకులు చోడవరం బస్సు కాంప్లెక్స్ వద్ద గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ఓ జిల్లా కో కన్వీనర్ ఎ.మౌనిక మాట్లాడుతూ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే నూతన జాతీయ విద్యా విధానం - 2020 రద్దు చేసి, పాఠశాల విలీనాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా డిగ్రీలో ప్రవేశపెట్టిన మేజర్ మైనర్ సబ్జెక్టుల విధానాన్ని రద్దు చేయాలని, డీఎస్సీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజేష్, శ్రీ హరి, మిత్ర, వంశీ పాల్గొన్నారు.

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని ఇరువాడ గ్రామంలో ఓటర్లకు ఈవిఎం మెషిన్‌పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌ఐ వీరయ్య ఓటర్లకు ఈవిఎం మెషిన్ ఎలా వినియోగించాలో అవగాహన కల్పించారు. ఈవిఎంల వినియోగంలో గ్రామీణ ఓటర్లు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మీ కనకరాజు పాల్గొన్నారు.



ఇవిఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ - 19 బాల బాలికల 67వ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను స్థానిక హాకీ క్రీడా ప్రాంగణం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖాధికారిణి బి.సుజాత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, సర్పంచ్ జయ రత్నకుమారి, తదితరులు హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖాధికారిణి సుజాత అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా ఆయా కళాశాల ప్రిన్సిపల్‌కు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు.

పలు జట్లు సత్తా

తూర్పుగోదావరి, అనంతపురం, కృష్ణ, నెల్లూరు, విజయనగరం, కడప, విశాఖపట్నం తదితర జిల్లాల నుండి హాకీ క్రీడాకారులు హాజరయ్యారు. మొదటి రోజున బాలుర విభాగంలో విజయనగరం-ప్రకాశం జిల్లాల జట్టు పోటీ పడగా ప్రకాశం విజయం సాధించింది .చిత్తూరు- తూర్పుగోదావరి గోదావరి జిల్లాల క్రీడాకారులు తలపడగా చిత్తూరు విజయం సాధించింది. అనంతపురం -శ్రీకాకుళం జిల్లాల క్రీడాకారులు పోటీ పడగా అనంతపురం క్రీడాకారులు విజయం సాధించారు. కర్నూలు -కృష్ణ, తూర్పుగోదావరి - గుంటూరు, అనంతపురం - విశాఖపట్నం జిల్లాల జట్లు డ్రా గా ముగిసాయి. బాలికల విభాగంలో అనంతపురం - చిత్తూరు జట్లు పోటీపడగా చిత్తూరు జిల్లా జట్టు విజయం సాధించింది. కోటపాడు మండలం భీమవరంకు చెందిన టి.శైలజ సబ్ జూనియర్స్ విభాగంలో ఇండియా తరఫున నెదర్లాండ్‌లో జరిగిన హాకీ పోటీల్లో పాల్గొనడంతో శైలజను ప్రజా ప్రతినిధులు, అధికారులు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హాకీ టోర్నమెంట్ అబ్జర్వర్ డి.సుధీర్, నక్కపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శైలజ, గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రాంబాబు, మణి రెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఫౌండర్ రెడ్డి సూరిబాబు, కె నానాజీ పాల్గొన్నారు.


పోటీలు ప్రారంభిస్తున్న వీసం రామకృష్ణ


సర్వే నిర్వహిస్తున్న అధికారులు

కెబి అగ్రహారంలో కొండ ప్రాంతం సర్వే

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి -కోటవురట్ల:కొండ ప్రాంతంపై కన్ను అంటూ గత నెల 18న వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కేబి అగ్రహారం వద్ద సర్వే నెంబర్ 14 రెవెన్యూ కొండ విస్తీర్ణం 67.45 ఎకరాల గ్రామకంఠం కొండను ఆక్రమణకు గురైందంటూ వచ్చిన వార్తపై ఇటీవల రెవెన్యూ సిబ్బంది కొండ ప్రాంతాన్ని సర్వే చేశారు. కొండ ప్రాంతం సమీపంలో పక్కా నిర్మాణాలు నిర్మించుకొని ఫామ్ హౌస్ ఏర్పాటు చేయడంపై సదరు ఫామ్ హౌస్ విస్తీర్ణం అదేవిధంగా కొండ పోరంబోకు విస్తీర్ణం ఎంత అనే విషయంపై సర్వే నిర్వహించారు. సర్వే రిపోర్ట్ ఉన్నతాధికారులకు పంపించినట్లు తహ సిల్దార్ జానకమ్మ తెలిపారు.

ఈ అంశంపై ఆమె మాట్లాడుతూ కొండ పోరంబోకు రెవెన్యూ గ్రామ కంఠంగా ఉందని సమీపంలో పక్కా నిర్మాణాలు ఏర్పాటు చేయడం నిజమేనని, వాటి విస్తీర్ణం తదితర అంశాలు కలెక్టర్ కార్యాలయంకు నివేదిక పంపించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.


స్వాగతం పలుకుతున్న నాయకులు

కాశీ విశ్వనాథ్‌కు సన్మానం

ప్రజాశక్తి -మాకవరపాలెం:వైసిపి నేత, నర్సీపట్నం నియోజకవర్గ పరిశీలకులు బొడ్డేటి కాశీవిశ్వనాథ్ నర్సీపట్నం విచ్చేసిన సందర్భంగా మాకవరపాలెం మండలం రాచపల్లి శ్రీకామేశ్వరమ్మ గుడి దగ్గర మాకవరపాలెం మండల నాయకులు ఆహ్వానం పలికారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, బొడ్డు గోవిందరావు, పెట్ల దొరబాబు పాల్గొన్నారు.

వెటర్నరీ అసిస్టెంట్స్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా మణికంఠ



ప్రజాశక్తి- వడ్డాది:పశుసంవర్ధక శాఖ ఆనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్స్ అసోసియేటెడ్ అనకాపల్లి జిల్లా ప్రెసిడెంట్‌గా వడ్డాదికి చెందిన వెలుగుల మణికంఠ ఎన్నికయ్యారు. అనకాపల్లిలో జరిగిన సమావేశంలో యూనియన్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా మణికంఠను అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. యూనియన్‌ని మరింత బలోపేతం చేస్తానని, సంఘం సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని మణికంఠ ఈ సందర్భంగా తెలిపారు. మణికంఠ ప్రస్తుతం బుచ్చయ్యపేట మండలం మంగళాపురం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మణికంఠను యూనియన్ సభ్యులు, మంగళాపురం సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు అభినందించారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- రావికమతం:ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లను మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం పలు గ్రామాల పంచాయతీల కార్యదర్శిలకు, సచివాలయ సిబ్బందికి ఎంపిపి పైల రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పైల రాజు మాట్లాడుతూ, సచివాలయ పరిధిలో ఆసక్తి గల క్రీడాకారులను ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. క్రీడారంగంలో అత్యధిక ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతో సిఎం జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.ఈ అవకాశాన్ని గ్రామాల్లోని క్రీడాకారులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, ఎంపీడీవో వెంకన్నబాబు, దేవా, గంట ఈశ్వరరావు, కవగుంట సర్పంచ్ దాసరి వరహాలు పాల్గొన్నారు.


రావికమతంలో కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి పైలా రాజు

కోటవురట్ల: క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎంపీపీ అప్పలనాయుడు తెలిపారు. బోడపాలెం గ్రామంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, స్థానిక సర్పంచ్ ఎరుకునాయుడు సమక్షంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని సచివాలయాలకు క్రీడా కిట్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వామినాయుడు, గ్రామ రెవెన్యూ అధికారి పెద్దన్న దొర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాకవరపాలెం:ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాను విజయవంతం చేయాలని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, క్రీడలను మరింత ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెట్టిందన్నారు. ఈ పోటీల్లో అధిక సంఖ్యలో యువతీ, యువకులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సీతామహలక్ష్మీ, వైసిపి నేతలు భద్రాచలం, గోవింద పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట: శాస్త్రీయ పద్ధతులు అనుసరించి సాగును చేపట్టాలని తద్వారా అధిక దిగుబడులను సాధించ వచ్చునని కింజరపు ఎర్రమనాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. గురువారం మండలంలోని పి.భీమవరం శివారు గొన్నవానిపాలెం గ్రామంలో వ్యవసాయ సాగులో పద్ధతులపై అవగాహన కల్పించారు డి.చేతన, సి.దివ్యశ్రీ, వై.జ్ఞాన సాహితి, పి.నాగ దీపిక, జి.నందిత ప్రియ, డి.నవ్య తదితరులు రైతులకు అవగాహన కల్పించారు. పంటల నమూనా వేసి ప్రదర్శన చేశారు. సర్పంచ్ పినపోలు రామనాయుడు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

స్పందన ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజాశక్తి -కోటవురట్ల:జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ జానకమ్మ ఆదేశించారు. గురువారం గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేయరాదని సిబ్బందికి సూచించారు. పలువురు రెవెన్యూ అధికారులు ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దార్

కొత్తకోటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -కొత్తకోట

మేజర్ పంచాయితీ కొత్తకోట ఎస్సి కాలనీ లలో పారి శుధ్య నిర్వహణ కు అధికారులు చర్యలు చేపట్టారు.ఎస్సి కాలనీ లో పారి శుధ్యం నిర్వహణ పై ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి ఈఓ కృష్ణమోహన్ స్పందించారు. ఈ మేరకు గురువారం పనులు చేపట్టారు.స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి తోడ పెద్ది వీధి, వెల్లంకి వీధి వరకూ ఉన్న మురుగు నీటి కాలువలు పూడిక పోవడంతో స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ప్రజాశక్తి లో కథనం రావడం తో ఈఓ కృష్ణ మోహన్ స్పందించి పూడిక తీత పనులు చేపట్టారు.


పూడికను తీయిస్తున్న కృష్ణమోహన్

ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పాకలపాడు గ్రామంలో గురువారం నూతనంగా నిర్మించిన శ్రీబాలరాజు బాబులు ఆలయంను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయాన్ని నిర్మించిన కమిటీ సభ్యులకు ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైసిపి మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రోడ్డు విస్తరణ పనులు

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం మేజర్ పంచాయితీ కొత్తకోటలో రోడ్డు విస్తరణ పనులు గురువారం చేపట్టారు. స్థానిక పంచాయితీ కార్యాలయం, పశువైద్య శాల నుంచి తొలిగా నిర్మాణాల తొలగింపు చేపట్టారు. రోడ్డుకి ఇరు వైపులా 60 అడుగుల మేర విస్తరణ పనులను చేసేందుకు శ్రీకారం చుట్టారు. గత కొన్నేళ్లగా గ్రామంలో విస్తరణ పనులు వాయిదా పడుతూ వస్తున్నాయి. గ్రామ శివారు సెంట్ మేరీ స్కూల్ నుండి స్టేట్ బ్యాంక్ అవతల దిబ్బలపాలెం గ్రామానికి వెళ్లే దారి వరకు 60 అడుగుల మేర రోడ్డు విస్తరణ చేపడుతున్నట్లు ఆర్అండ్‌బి అధికారులు ప్రకటించారు. రోడ్డుకు ఇరు వైపులా ఆక్రమణలు తొలగించి కాలవులు నిర్మాణం తక్షణమే చేపడుతున్నట్లు సర్పంచ్, ఉప సర్పంచ్ కోన లోవరాజు, పందల దేవ, ఈఓ కృష్ణ మోహన్ పేర్కొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

కొత్తకోట:కొత్తకోట గ్రామ రోడ్డు విస్తరణకు అందరూ సహకరించాలని పంచాయితీ ఈఓ కృష్ణ మోహన్ కోరారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, గత కొంత కాలంగా రోడ్డు విస్తరణకు నోచుకోక వాహనదారులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు.చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ, ఆర్అండ్‌బి అధికారుల సలహా మేరకు సుమారు 80 అడుగుల మేర విస్తరణ పనులు చేపట్టాలని సూచనలు చేసారని, పలుమార్లు స్థానిక ప్రజా ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి చిరు వ్యాపారులకు నష్టం కలగకుండా సుమారు 60 అడుగుల పరిమితం చేశామని వారు పేర్కొన్నారు.


రోడ్డు పక్కన నిర్మాణాలు తొలగిస్తున్న సిబ్బంది


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

టిడిపి హయాంలో హామీలు విస్మరణ

వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్

ప్రజాశక్తి-యస్.రాయవరం: గత రెండు రోజులుగా పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన లోకేష్ యువగళం పాదయాత్రను చూస్తుంటే కామెడీ యాత్రను తలపిస్తుందని జిల్లా వైకాపా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ విమర్శించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా, రైతు రుణమాఫీలు అంటూ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి పబ్బం గడిపిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. అధికారంలో ఉన్న కాలంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటో మాజీ ఎమ్మెల్యే అనిత, ఇతర తెదేపా నాయకులు తెలపాలన్నారు. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ, టిడిపి అధికారంలో ఉండగా నియోజకవర్గానికి డిగ్రీ కాలేజ్ తెస్తామని, నక్కపల్లి ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని పలు హామీలు ఇచ్చి మరిచిన ఘనత టిడిపిదని, అధికార తాపత్రయం తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచన లేని నీచ సంస్కృతి చంద్రబాబుదని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, బడుగు, బలహీన, వర్గాలకు, అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. నారా లోకేష్ మరో మూడు నెలల్లో అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని, అధికారం కోసం అర్రులు చాస్తూ భ్రమలో బతుకుతున్నారని, టిడిపి పార్టీకి చంద్రబాబుకే భవిష్యత్తు లేదన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, చిక్కాల రామారావు, మాతా గురునాధరావు, పోలిశెట్టి పెద ఈశ్వర్రావు, అద్దేపల్లి నూకునాయుడు, దుబాసి సాయి, లొడగల చంద్రరావు, శ్రీపతి రాజు, జనపరెడ్డి శేషారత్నం, మణిరాజు, నీలేంద్రరావు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన అప్పలరాజు

ప్రజాశక్తి-మాడుగుల: ఎలమంచిలిలో మాడుగులకు చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు, మాజీ సిడిసి చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాజీ జెడ్పిటిసి పుప్పాల సరోజినీ నారా లోకేష్‌ను పాదయాత్రలో కలుసుకున్నారు. మాడుగులకు సంబంధించిన తెలుగుదేశం విషయాలను ఆయనతో చర్చించారు. మాడుగుల మోద కొండమ్మ అమ్మవారి జ్ఞాపికను లోకేష్ కు బహుకరించారు. వీరితోపాటు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ ఉన్నారు.


లోకేష్‌తో అప్పలరాజు


రవికుమార్‌ను అభినందిస్తున్న నాయకులు

టిడిపి నేత రవికుమార్‌కు అభినందనలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట: మండలంలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ నమోదులో ప్రతిభ కనబరిచిన మండలంలోని తురకల పూడి గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్ కోరుకొండ రవికుమార్‌ను, బూత్ ఇన్చార్జ్ లను అభినందించారు. గురువారం చోడవరంలో జరిగిన తెదేపా విస్తత స్థాయి సమావేశంలో టీడీపీ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ బుద్ధ వెంకన్న, ఛీరాల టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండయ్య యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, పరిశీలకులు వి.మూర్తి యాదవ్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లునాయుడు అభినందించారు.

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం


కశింకోటలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి - యంత్రాంగం:

సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఉధృతంగా గరువారం కొనసాగింది. వివిధ రూపాల్లో అంగన్‌వాడీలు ఆందోళనలు చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పెందుర్తి: ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. వారి పోరాటానికి జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మద్దతు తెలిపి మాట్లాడారు. సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి బి.జగన్, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.బృందావతి, దేవి భవాని పాల్గొన్నారు.

ఆనందపురం: అంగన్వాడీల సమ్మెలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ఎన్ మూర్తి, ఐద్వా డివిజన్ కార్యదర్శి కె.నాగరాణి, అంగన్వాడీ జిల్లా కోశాధికారి పద్మావతి, ఆనందపురం, పద్మనాభం భీమిలి, మధురవాడ మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు,

పెందుర్తి : తమ సమస్యల పరిష్కారానికి అంగన్వాడీ సిబ్బంది నిరవధిక సమ్మె ఒకవైపు చేస్తుండగా, మరోవైపు గురువారం రాత్రి పలు అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టి, కేంద్రాల్లోకి సచివాలయ సిబ్బంది చొరబడి హడావిడి చేయడంపై ఆందోళన వ్యక్తమౌతోంది. నరవ, అప్పలనరసయ్య కాలనీ గంగిరెడ్డి కాలనీ, పల్లి నారాయణపురం, పెందుర్తి తదితర ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు ఉసచివాలయ ఎంఎస్‌కె సిబ్బందితో పాటు మరికొంత మంది సిబ్బంది వెళ్లి, తాళాలు పగలగొట్టి రాత్రికి రాత్రి స్టాకును తనిఖీలు చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానికులు కొన్నిచోట్ల సిబ్బందిపై తిరగబడాడరు. అంగన్వాడీ టీచర్లు లేకుండా కేంద్రాల్లో చొరబడే అధికారం మీకెవరిచ్చారంటూ తిరగబడ్డారు.

ప్రభుత్వం తీరు చాలా దుర్మార్గం

అమ్మవారు టీచర్లు సమ్మెలో ఉన్నారని తెలుసుకొని ఉన్నతాధికారుల ఆదేశాలతో కేంద్రాల్లోకి చొరబడడం దుర్మార్గమని అంగన్వాడీల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బృందావతి ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో ఉన్న అంగన్వాడీలు రాత్రికిరాత్రి ఎవరైనా స్టాక్ దొంగలించే అవకాశం ఉందాయని ప్రశ్నించారు. అలాంటపుడు ఇలా కేంద్రాల్లోని దౌర్జన్యంగా చొరబడాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. ప్రభుత్వ తీరు దుర్మార్గమని, ఎన్ని కుట్రలు, పన్నాగాలు చేసినా తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

నక్కపల్లి: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి మూడవ రోజుకు చేరింది. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి టీచర్లు, ఆయాలు మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. జనసేన నేత బోడపాటి శివ దత్, కాంగ్రెస్ పార్టీ నేత మేడేటి శంకర్ అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. ఏపీ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి, యూనియన్ నాయకులు బి.సుబ్బలక్ష్మి, రమణమ్మ, సీత, నూకరత్నం, సత్య వేణి, కవిత, లక్ష్మి రాజ్యం, ఉమ్మడి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు .

రావికమతం: ఐసిడిఎస్ ప్రాజెక్టు సమీపంలో ఏర్పాటు చేసిన సమ్మెలో భారీ ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు. ఈ సమ్మెకు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మైచర్ల నాయుడు, పి.నాయుడు, ఎస్ శివశంకరు, బి .రామ నాయుడు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు బీ.వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సత్యవేణి, సిఐటియు మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి పాల్గొన్నారు.


గొలుగొండలో అంగన్‌వాడీల నిరసన

మాడుగుల: మాడుగుల బస్టాండ్ ఆవరణలో అంగన్వాడీలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని లేకుంటే సమ్మె ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బేతా భాగ్యలక్ష్మి, మేడపు రెడ్డి జానకి తెలిపారు. అంగన్వాడి వర్కర్స్‌కు మాడుగుల మండల కాంగ్రెస్ నాయకులు పడాల కొండలరావు, తెలుగుదేశం నాయకులు పివిజి కుమార్ తమ సంఘీభావాన్ని తెలిపారు.

గొలుగొండ: మండలంలోని జోగుంపేట గ్రామంలో అంగన్వాడీలు కేంద్రం తలుపులు తెరవడానికి ప్రయత్నించిన సిడిపిఒ గౌరిని గురువారం అడ్డుకున్నారు. దీంతో, సిడిపిఒ అక్కడ నుంచి వెళ్లి పోయారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం దిగొచ్చేంత వరకు ఆందోళన ఉదృతం చేస్తామన్నారు.

గొలుగొండ: అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర డిమాండ్ చేశారు. గొలుగొండ ఐసిడిఎస్ కేంద్రం వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు జనసేన నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, గత మూడు రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాయకులు కొప్పాక కళ్యాణ్, జనరల్ సెక్రటరీ మారిశెట్టి రాజా, జనసైనికులు పాల్గొన్నారు.


రావికమతంలో మోకాళ్లపై నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

కశింకోట :సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ల పిలుపు మేరకు చేపట్టిన సమ్మె మూడో రోజూ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా మూడో రోజు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేయడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు దాకారపు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా నాయకురాలు డిడి వరలక్ష్మి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ శేష, కశింకోట మండల నాయకులు తనూజ, కృష్ణవేణి, వరలక్ష్మి పెద్ద సంఖ్యలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు సందర్శించి మద్దతు తెలిపారు.

కె.కోటపాడు : తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె గురువారం నాటికి మూడవ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి కేంద్రాలను తెరిపించడానికి పూనుకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి కుమారి హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు, అంగన్వాడి కార్యకర్తలు పి భవాని, ఎం లక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : మునగపాకలో గురువారం అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ధర్నా శిబిరం వద్ద మోకాళ్లపై నించొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం దిగి వచ్చేవరకు ఈ ఆందోళన విరమించేది లేదని అంగన్వాడీలు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ బ్రహ్మాజీ, కె.సోమనాయుడు, ఆడారి రామలక్ష్మి, అంజలి, తులస లక్ష్మి, బంగారమ్మ, అరుణకుమారి, జయలక్ష్మి, వెంకటలక్ష్మి, సరస్వతి, హేమలత పాల్గొన్నారు.

తాళాలు తెరిచేందుకు ప్రయత్నం

మండల కేంద్రంలోని సచివాలయానికి సచివాలయ కానిస్టేబుల్ వెళ్లి రాయితో తాళం కప్పలను విడగొట్టే ప్రయత్నం చేశారు. ఇది తెలుసుకున్న సిఐటియు నాయకులు ఎస్ బ్రహ్మాజీ, కే సోమనాయుడు అడ్డుకొని ఆమెతో వాగ్వివాదం చేశారు. అంగన్వాడీలు న్యాయమైన కోర్కెలు తీర్చమని శాంతియుతంగా ధర్నా వేసుకున్నారే తప్ప, హింసకు పాల్పడలేదని పేర్కొన్నారు. రాయితో కప్పలను విడగొట్టి చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవడం ఏ చట్టంలో ఉందని ఎదురు ప్రశ్న వేశారు. దానితో ఆమె రాయిని అక్కడే పడవేసి వెనుదిరిగారు. కార్యక్రమంలో ఆడారి రామలక్ష్మి అంజలి, తులస లక్ష్మి, బంగారమ్మ, అరుణకుమారి, జయలక్ష్మి, వెంకటలక్ష్మి, సరస్వతి, హేమలత, సిఐటియు నాయకులు ఎస్ బ్రహ్మాజీ, కే సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాగవరంలో..

మునగపాక రూరల్ : మండలంలోని నాగవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టేందుకు సచివాలయ సెక్రటరీతో కూడిన బృందం గురువారం విఫల ప్రయత్నం చేశారు. అంగన్వాడీలు సమ్మె బాట పట్టడంతో అంగన్వాడి కేంద్ర కప్పలను విడగొట్టి గదిని తెరిచే ప్రయత్నం చేయగా స్థానిక ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు అడ్డుకున్నారు. మీ దగ్గర ప్రభుత్వ జీవో ఏమైన వుందా అని ఆయన ప్రశ్నించగా పంచాయతీ సెక్రటరీ అక్కడనుండి వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అంగన్వాడీల పై కక్ష సాధింపు చర్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించుకోవడం మానుకోవాలని పంచాయతీ సెక్రటరీని , సిబ్బందిని హెచ్చరించారు.

అంగన్‌వాడీలపై బెదిరింపులు ఆపాలి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

విశాఖ కలెక్టరేట్ : అంగన్‌వాడీలపై బెదిరింపులు ఆపాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి అన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి మూడో రోజుకు చేరుకుంది. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మోకాళ్లపై నిలబడి అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.తులసి నాయకత్వం వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ జగన్‌మెహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీలపై నిర్బంధం ప్రయోగించడం ద్వారా ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వుంటుందని హెచ్చరించారు. కొందరు ఎమ్మెల్యేలు నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. అంగన్‌వాడీలు తెగబలిసి రోడ్లు ఎక్కారని మాట్లాడం చూస్తుంటే మహిళల పట్ల వారికి ఏ మాత్రం గౌరవం ఉందో అర్ధమవుతుందన్నారు. తక్షణమే జగన్ ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జి.అప్పలరాజు, పి.వెంకటరావు, చంద్రమౌళి, ఎఐటియుసి నాయకులు చంద్రశేఖర్, ఐఎఫ్‌టియు నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, లక్ష్మి, మల్లన్నలతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అంగన్‌వాడీల పోరాటానికి సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. అంగన్‌వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.మణి, నాయకులు వెంకటలక్ష్మి, నాగేశ్వరి, నూకరత్నం, కృప, శ్యామలాదేవి, అరుణ, నర్సయమ్మ, దేవి, కుమారి పాల్గొన్నారు.


విశాఖలో మాట్లాడుతున్న రమాదేవి